నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | జులై 11, 2024 | www.navatelangana.com

సీజనల్ వ్యాధులపై కంట్రోల్ రూం ఏర్పాటు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా సీజనల్ వ్యాధులు సోకితే, సెల్ నెంబర్లు: 73864-29323, 90597-64785 కు ఫోన్ చేసి కంట్రోల్ రూం కు సమాచారం అందించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు కంట్రోల్ రూమ్‌కు సమాచారం తెలుపవచ్చని అన్నారు. సాధారణంగా వర్షాకాలంలో మలేరియా, చికున్ గున్యా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమాచారం కంట్రోల్ రూంకు అందిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన వైద్య బృందాలు స్పందించి చర్యలు తీసుకునేలా సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

వర్షాకాలంలో పరిశుభ్రత పాటించాలి

- జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-రామారెడ్డి


మొక్కను నాటుతున్న డిప్యూటీ సీఈఓ

వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పరిశుభ్రతను పాటించేలా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి బుధవారం స్థానిక అధికారులకు సూచించారు. మండలంలోని మద్దికుంట శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మద్దికుంట, రామారెడ్డి నర్సరీలను, కంపోస్ట్ చెడులను పరిశీలించారు. మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సవితా రెడ్డి, ఏ పి ఓ ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు క్రాంతి కుమార్, నరేష్, క్షేత్ర సహాయకులు చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలి

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. వినతి పత్రాన్ని డిటిఓ నరసింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ అధ్యక్షులు రాజనర్సు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహిబ్ అలీ, దీపక్ ప్రభాకర్, అంగన్వాడీ యూనియన్ నుండి సుకన్య, రాజమణి, సునీత, లలిత, నిర్మల, మాల, కనుక లక్ష్మీ, సప్న ఆశా వర్కర్ యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
- కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి
- డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసనలు


కంఠేశ్వర్: ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు


కామారెడ్డిలో...

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. డిమాండ్స్ డే లో భాగంగా ఇరు జిల్లా కేంద్రాలతో పాటు పలుమండలాల్లో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పలు ప్రజాసంఘాల నాయకులు, వివిధ రంగాల కార్మికులు నిరసనలు చేపట్టి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్‌లో సీఐటీయూ ఆద్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈవిఎల్ నారాయణ. సిఐటియు జిల్లా కార్యదర్శి స్వర్ణ మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. గత పదేళ్ళుగా సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్ళీ ఉవ్విళ్ళూరుతున్నది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 4 లేబర్ కోడ్లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది, బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నది. ఈపిఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరిమాలనాను భారీగా తగ్గించింది. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని గతంలో పార్లమెంట్లో ఆమోదించుకున్న 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలని, ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, కనీస వేతనం రూ.26,000/- నిర్ణయించాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వారిని పర్మినెంట్ చేయాలని, ఆలోపు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే డిమాండ్స్ పాటు మరిన్ని డిమాండ్లు దేశవ్యాప్తంగా 2024 జూలై 10న కార్మికుల కోర్కెల దినం పాటించాలని సిఐటియు పిలుపు నిచ్చింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జూలై 10న జిల్లా మండల, పారిశ్రామిక కేంద్రాల్లో ధర్నాలను నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని కోరుతున్నట్టు' తెలిపారు.

ఎన్నికల్లో గెలిచిన ఎంపిలు పార్లమెంట్లో ప్రమాణస్వీకారం చేయకముందే, బిజెపి ప్రభుత్వం మతోన్మాద-కార్పొరేట్ శక్తులకు లాభాలు ఒడిసి పట్టేందుకు రంగంలోకి దిగింది. కార్మికుల ఈపిఎఫ్ బకాయిల చెల్లింపులో యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించింది. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ (ఎన్ఎంపి) పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను లీజుకివ్వడం, అమ్మివేయడం, ప్రైవేటీకరణ చేయడం లాంటివి మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బిజెపి ప్రభుత్వం బహిరంగ వేలం వేస్తున్నది. కనీస వేతనం రూ.26,000/-ల అమలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లింపు, ఓపిఎస్ రద్దు, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు వంటి అంశాలపై మాత్రం కేంద్ర బిజెపి ప్రభుత్వం నోరు మెదపకపోవడం అన్యాయం. 2023 డిసెంబర్ 7న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఉద్యోగ, కార్మికులకు అనేక హామీలిచ్చారు. అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా ఇచ్చిన హామీల గురించిన ఊసే లేదు. కార్మిక సమస్యలపై కనీసం చర్చ కూడా చేయలేదు. ఈ కాలంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పారిశ్రామికవేత్తలు, ఐటి అధిపతులు, ఫార్మా యాజమాన్యాలతో పాటు మధ్యతరగతి పరిశ్రమల యజమానులు, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లతో అనేకసార్లు సమావేశాలు జరిపారు. కానీ తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాలకు 6 నెలలుగా కనీసం అపాయింట్ మెంట్స్ కూడా ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి కార్మిక సంఘాలతో సమావేశం కావాలని, కార్మిక సమస్యలు చర్చించాలని కార్మిక సంఘాలు చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోవడం లేదని' అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, ఆశ యూనియన్ జిల్లా నాయకులు రేణుక, సుకన్య, లలిత , భారతి, శోభ, వాణి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ అశిష్ సంగ్వాన్

ప్రైవేటు ఆస్పత్రుల రిజిస్ట్రేషన్
అథారిటీకమిటీ ద్వారానే ఆమోదించాలి

- అనుమతిలేని ఆస్పత్రులకు నోటీసు ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
- రెగ్యూలర్‌గా తనిఖీ చేయాలని ఆదేశం

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రైవేటు ఆసుపత్రిల రిజిస్ట్రేషన్, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ ద్వారానే ఆమోదించి ఇవ్వాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో నిర్వాహకులు, వైద్యులు ప్రతినెల నివేదికలు, రోజువారి ప్రసవాల వివరాలు, సీజనల్ వ్యాధుల వివరాలను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని తెలిపారు. సంవత్సరానికి ఒక పర్యాయం రిజిస్ట్రేషన్ పొందిన ఆసుపత్రులను సందర్శించాలని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ మీటింగ్ నిర్వహించాలన్నారు. అనుమతి లేని ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసి జరిమానాలు విధించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. దరఖాస్తులు నమోదు చేసిన డాక్టర్లచే ఆసుపత్రి నిర్వహించాలని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ దరఖాస్తులో నమోదు చేసిన వైద్యులు కాకుండా ఇతర వైద్యులు, వైద్య సేవలు అందిస్తే వైద్యశాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మగ పిల్లలు పుట్టడానికి మందులు పోస్తే వారిపైన, ఆస్పత్రి యజమాన్యం పైన డిఆర్ఎ యాక్ట్ 2010, పిసిపి ఎన్డిటి యాక్ట్ 1994 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిటీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ఏ. అరవింద్ కుమార్, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు శోభారాణి, శిరీష, వేణుగోపాల్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవం చురుగ్గా సాగాలి

- జెడ్పి సీఈవో, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చందర్ నాయక్

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చురుగ్గా సాగాలని ఈ కార్యక్రమం విజయవంతానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జడ్పి సీఈఓ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చందర్ నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామపంచాయతీ కమ్యూనిటీ ప్లాంటేషన్లో మోడల్ స్కూల్ విద్యార్థులతో పాటు పాల్గొన్నారు. అనంతరం మద్నూర్ గ్రామ నర్సరీని సందర్శించి మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లకు అలాగే ఉపాధి హామీ సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాణి మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య మండల ఉపాధి హామీ ప్రోగ్రాం అధికారి పద్మ మండలములో గ్రామ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చందర్‌నాయక్

అనుమతల్లేకుండా..
యథేచ్ఛగా భవన నిర్మాణాలు

- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండీ
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న జీపీ కార్యదర్శులు..?

నవతెలంగాణ-కామారెడ్డి


భిక్కనూర్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనం

గృహ నిర్మాణం, వ్యాపార సముదాయాల కోసం గదులను నిర్మించుకోవడానికి మున్సిపాలిటీలో కమిషనర్, పట్టణం, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల అనుమతి తీసుకొని భవనాలు నిర్మించుకోవాలి. గ్రామపంచాయతీలలో కార్యదర్శులు అనుమతులు ఇస్తేనే భవన నిర్మాణాలు చేపట్టవలసి ఉంటుంది. ఒకవేళ నిర్మాణాల కోసం అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టినా.. నిర్మాణం పూర్తయిన తర్వాత అనుమతులు తీసుకొని గదులను గృహాలు, వ్యాపార సముదాయాల కొరకు ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. వ్యాపార సముదాయాల కొరకైతే వీటికి ప్రత్యేకంగా కమర్షియల్ సముదాయమని గ్రామపంచాయతీ అయితే గ్రామపంచాయతీ నుండి, మున్సిపాలిటీ అయితే మున్సిపాలిటీ నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీ కార్యదర్శులకు ముడుపులు ముడితే చాలు అనుమతి ఎప్పుడు తీసుకున్న సరిపోతుంది అన్న చందంగా ప్రస్తుతం గ్రామపంచాయతీలలో తయారైంది.

కామారెడ్డి జిల్లాలోని భిక్కనూర్, దోమకొండ, బీబీపేట్, రాజంపేట, మాచారెడ్డి మండలాలలో పలు గ్రామాలలో నిర్మాణాలు ఎలా ఉన్నా పంచాయతీ కార్యదర్శులు పరిశీలించకుండా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని గ్రామాలలో అనుమతుల కోసం ఒక చిత్రపటాన్ని చూపి నిర్మాణాల కోసం మరో చిత్రపటం చూపుతూ కార్యదర్శులకు ముడుపులు అందజేసి నిర్మాణాలు చేపడుతున్నారు. భిక్కనూర్ పట్టణ కేంద్రంలోతో పాటు మండలంలో ఉన్న కొన్ని గ్రామాలలో యథేచ్ఛగా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నా కార్యదర్శులు చూసి చూడనట్టు వ్యవరిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణాలు పూర్తయిన తర్వాత అనుమతి తీసుకోవాలని నిర్మించిన వారికి కనీసం సూచనలు, నోటీసులు అందజేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ప్రస్తుతం గ్రామపంచాయతీలో సర్పంచుల కాలం ముగిసిన తర్వాత పూర్తి అధికారాలు ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఉంది. గ్రామంలో అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉంది. నిర్మాణాలు ఏ విధంగా ఉంటే తమకేమీ సంబంధం అన్నట్టు కేవలం ముడుపులు అందితే చాలు అన్న చందంగా కార్యదర్శులు వ్యవరిస్తున్నట్లు ప్రజలు, స్థానికులు తెలియజేస్తున్నారు.

భిక్కనూర్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఒకటి చూపి నిర్మాణాలు మరొకటి నిర్మించడం, కొన్ని నిర్మాణాలు అయితే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించడం వంటివి జరుగుతున్నా పంచాయతీ కార్యదర్శి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి వ్యాపార సముదాయాల కోసం నిర్మాణాలు చేపడుతున్న సమయంలో కమర్షియల్ టాక్స్ చెల్లించవలసి ఉంటుంది. డిటిసిపి అనుమతి తీసుకొని నిర్మాణాలు చేపట్టాలి కానీ గృహ నిర్మాణాల కొరకు అనుమతి తీసుకొని వ్యాపార సముదాయాల కొరకు వినియోగించుకోవడం నిబంధనలకు విరుద్ధం. భిక్కనూరు పట్టణంలో గృహ నిర్మాణాల కొరకు అనుమతులు తీసుకొని వ్యాపార సముదాయాలు కొరకు నిర్మాణాలు చేపడుతున్నారు.

అనుమతులు ఒకటి తీసుకుని నిర్మాణాలు మరొకటి నిర్మించి పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న కార్యదర్శులలో చలనం లేదు. ఇప్పటికైనా నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారా..? కేవలం నోటీసులు మాత్రమే అందజేసి చేతులు దులుపుకుంటారా అని వేచి చూడాల్సి ఉంది.

సమస్యలు తీర్చండి

- కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

నవతెలంగాణ-కామారెడ్డి


వినతి పత్రాన్ని అందజేస్తు ఎమ్మెల్యే మదన్ మోహన్‌రెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కోరారు. ఈ మేరకు నియోజకవర్గ నాయకులతో కలిసి బుధవారం కామారెడ్డిలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను కలిసి వినతిపత్రం అందజేసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్.. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ 6 నెలల నుండి పెండింగ్‌లో ఉన్నందున గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యూ (మల్టీ పర్పస్ వర్కర్స్) జీతాలను డిఎంఎఫ్‌టి ఫండ్ నుండి ఏర్పాటు చేయలని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ చెల్లింపుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటును సిద్ధం చేయాలని కోరారు.

ఉపాధ్యాయుల బదిలీల సమయంలో ఖాళీలు ఏర్పడితే పాఠశాలలకు విద్యా వాలంటీర్లను నియమించాలనీ, కాంప్లెక్స్ పాఠశాలల్లో క్లరికల్ సిబ్బంది కొరత కారణంగా విద్యా శాఖలో వివిధ విభాగాల్లో మిగులు ఉన్న వీఆర్‌ఏ, వీఆర్‌వోల డిప్యుటేషన్ (సర్దుబాటు) చేయాలనే విని పత్రంలో కోరారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రేషన్ డీలర్ల ఖాళీలను భర్తీ చేయలని, రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 8 మండలాల తహశీల్దార్ కార్యాలయాలకు తగినంత సిబ్బందిని (ఆర్ఐ, జె ఎ, సర్వేయర్లు) కేటాయించలాన్నారు. అవసరమైన నివాస ప్రాంతాలలో 11 కె.వి లైన్లను మార్చడం ప్రారంభించాలనీ, ఎల్లారెడ్డి పట్టణంలోని పురాతన బావుల సుందరీకరణపై పనులను వేగవంతం చేయాలనీ, విద్యుత్ సమస్య - ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులకు 10 రోజుల కంటే ఎక్కువ సమయం పడుతుందనీ దీంతో వేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయి అన్నారు.

పోడు భూముల సమస్యను పరిష్కరించాలని, గ్రామ ప్రజల ఇంటి నిర్మాణం కోసం ఇసుక సేకరణ సంక్లిష్టంగా మారింది, సమస్యను పరిష్కరించలని కోరారు. తెల్ల జొన్నలు పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలనీ, సంబంధిత శాఖ వారు నిర్దిష్ట పరిమితి వరకు కొనుగోళ్లను చేసి అనంతరం కొనుగోలను నిలిపివేస్తున్నారు.

నిజాంసాగర్ నుండి సాగునీటి కోసం నీటి విడుదల చేయలనీ తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించి వాటిపై కలెక్టర్ తో చర్చించారు.

2.25 కిలోల ఎండు గంజాయి పట్టివేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

2.250 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ బుధవారం తెలిపారు. నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నిజామాబాద్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ వెంకటేష్, ఎస్సై నరసింహ చారి సిబ్బంది నారాయణ, భోజన, ఉత్తం, అవినాష్, విష్ణు, నగరంలోని బైపాస్ రోడ్డు చంద్రశేఖర్ కాలనీ ఎక్స్ రోడ్ వద్ద అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నారని సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ సిబ్బంది ద్విచక్ర వాహనాలను తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ఒక వాహనంపై అనుమానాస్పదంగా కనిపించిన వారిని తనిఖీ చేయగా ఒక పాలిథిన్ కవర్లో రెండు కిలోల 250 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఓ ద్విచక్ర వాహనాన్ని, ఇద్దరూ నిందితులు నిజామాబాద్‌కు చెందిన బాబా ఖాన్, మిర్చి కాంపౌండ్ నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాకు చెందిన కేతావత్ కిషన్ కల్హేరు మండలం, గ్రామం బిబిపేట్, నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలియజేశారు.


గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు

నర్సరీని పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి



నర్సరీని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలోని నర్సరీని మండల ప్రత్యేక అధికారి వాజిద్ హుస్సేన్, ఎంపీడీవో హెచ్ శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. వర్షాలు ప్రారంభం కావడంతో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయాలని వారు సూచించారు. ప్రతి కుటుంబం కచ్చితంగా పూల మొక్కలతోపాటు కరివేపాకు, తదితర మొక్కలను పెంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు పిఆర్ టి యు మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, గ్రామ కార్యదర్శి సిహెచ్.సాయి పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం ప్రారంభం

నవతెలంగాణ-బోధన్

మండలంలోని సాలూర గ్రామం మంజీర వద్ద గల ఎత్తిపోతల పథకాన్ని రైతులు, ఎత్తిపోతల కమిటీ ప్రతినిధులు బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం వరినాట్లు ప్రారంభం కావడం, వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుండడంతో ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదలచేయడం జరిగిందన్నారు. రైతుల సహాయార్థం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయడం జరిగిందని ఎమ్మెల్యేకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలో 1600 ఎకరాల పంట సాగు చేయడానికి సాగునీరు అందుతుందన్నారు. కావున రైతులు నీటిని వృథా చేయకుండా పంటలు పండించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ సురేష్ పటేల్, అల్లే రమేష్, నాగరాజు, కందిమల్ల లక్ష్మణ్, భూమయ్య, బుద్ధె లక్ష్మణ్, సాయిరెడ్డి, సాయన్న, మామిడి బసంత్ పాల్గొన్నారు.

ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్‌ను కలిసిన వర్ని నాయకులు



చైర్మన్ సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్యాలయంలో ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కాసుల బాలరాజును వర్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కలసి పుష్ప గుచ్ఛం అందజేశారు. శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ కూనిపూర్ రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ బాబా , మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామినేని నాగేశ్వర్రావు, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ భారీ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నేమని రఘు, మారుతీ సెట్, బాలగౌడ్, బీసీ మండల అధ్యక్షులు నేరడ్ల సాయిలు, అరుణ్ రెడ్డి, నిఖిల్, బిందు, తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

నవతెలంగాణ-నందిపేట్

నందిపేట మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, ఉర్దూ మీడియం ఇంటర్ కళాశాలను ఏర్పాటు చేయాలంటూ బుధవారం హైదరాబాద్‌లో మంత్రివర్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ జూపల్లి కృష్ణారావుకు నందిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి నందిపేట మండలంలో 33 గ్రామాలు ఉన్నాయని పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలంటే 26 కిలోమీటర్ల దూరం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని, ముఖ్యంగా బాలికల చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. అలాగే ఉర్దూ మీడియం ఇంటర్ కళాశాల లేక చాలామంది మైనారిటీ విద్యార్థులు తమ చదువుకు ముగింపు పలుకుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలకు మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మొరపెట్టుకున్న ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోలేదని అన్నారు. నందిపేట మండల ప్రజల చిరకాల కోరిక అయిన డిగ్రీ కళాశాల, ఉర్దూ మీడియం ఇంటర్ కళాశాలలను మంజూరు చేయించాలని వినతి పత్రం ద్వారా విన్నవించామని మంద మహిపాల్ తెలిపారు.

ఇంటింటికి హరితహారం మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మండల ప్రత్యేక అధికారి వాజిద్ హుస్సేన్, ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్, ఎంఈఓ గణేష్ రావు, ఎంపీఓ గౌస్ ఉద్దీన్, లు ప్రతి కుటుంబానికి మొక్కల పంపిణీకి శ్రీకారం చుట్టారు. హరితహారంలో భాగంగా ప్రతి ఇంటి పెరట్లో మొక్కలు నాటాలని వారు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటి ముందు మొక్కలు పెంచాలని వారన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సిహెచ్ సాయి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం మండల ప్రత్యేక అధికారి వాజిద్ హుస్సేన్ మొక్కలు నాటారు. ప్రతి ఒకరు తమ ఇంటి పెరట్లో మొక్కలు నాటుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ గౌస్ ఉద్దీన్, ఎంఈఓ గణేష్ రావు, ఏపీఓ రమణ, గ్రామ కార్యదర్శి సిహెచ్ సాయి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ప్రకృతి వనాన్ని సందర్శించిన అధికారులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని బృహత్ ప్రకృతి వనాన్ని ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్, ఎంపీ ఓ రమణ, బృహ త్ ప్రకృతి వనాన్ని సందర్శించారు. ప్రకృతి వనాలను కాపాడుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీ ఓ గౌస్ ఉద్దీన్, టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వర్, క్షేత్ర సహాయకుడు ఉల్లి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని మహతి విద్యాలయం, మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలను బుధవారం కిసాన్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యాధులు ప్రబలకుండా పాఠశాలల పరిసరాలను, వంట గదులను, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చిలుకవాణి, మధుమతి వైద్య సిబ్బంది రాజు, ఆశ వర్కర్ గంగామణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పును అమలు చెయ్యాలి



ఆర్మూర్: ధర్న నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



కమ్మర్‌పల్లిలో...



మోర్తాడ్‌లో...

- గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- డిమాండ్స్‌డే సందర్భంగా వినతులు

జిల్లా వ్యాప్తంగా వివిధ స్కీముల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లు డిమాండ్స్‌డే నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్లకు అందజేశారు.

నవతెలంగాణ-విలేకరులు

ఆర్మూర్: రాష్ట్రంలో 24 రోజుల నిరవధిక సమ్మె సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు పి.చంద్రకళ అన్నారు. ఆల్ ఇండియా డిమాండ్స్ డే నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే బడ్జెట్లో ఐసిడిఎస్‌కు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, అంగన్వాడి టీచర్లను మూడవ తరగతి, హెల్పర్లను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం నెలకు 26వేలు, పెన్షన్ 10వేలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు దేశవ్యాప్తంగా ఒకే విధమైన నిబంధనలు ఉండాలని అన్నారు. స్కీం వర్కర్ల అదరికీ వెంటనే పే కమిషన్ ఏర్పాటు చేయాలని, ఐసిడిఎస్ను ప్రైవేటీకరణ చేయరాదని, ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని అన్నారు .ఈ సందర్భంగా తహసిల్దార్ గజాననుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ జగదాంబ, సునంద, లక్ష్మి, అరుణ, శారద గంగామణి, తదితరులు పాల్గొన్నారు.

బోధన్: సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బుధవారం బోధన్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా నాయకులు ఏషాల గంగాధర్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గత 48 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని పట్టించుకోవడం లేదన్నారు. అలాగే ఆశ వర్కర్లు 33 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. వీరికి ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతినెల 1 నుండి 5వ తేదీ లోపు వేతనాలు అందించాలని, అంగన్వాడీ టీచర్ రిటైర్మెంట్ కు 5 లక్షలు, ఆయాల రిటర్మెంట్‌కు 3 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీచర్ కు, ఆయాకు నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని, సంబంధంలేని పనులు అప్పగించరాదని అన్నారు. కార్యక్రమంలో బోధన్ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు విక్టోరియా రాణి, ఉపాధ్యక్షురాలు రేణుక, సవిత, జంబిశెట్టి లక్ష్మి, శిరీష, జమున ,లక్ష్మి, కమల, గోదావరి, బాలవ్వ, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ బోధన్ రెవిన్యూ డివిజన్ అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి దివ్య పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యలను వేంటనే పరిష్కరించాలని డిమాండ్స్‌డే లో భాగంగా ఇందల్ వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద (అశా కార్యకర్తలు సీఐటీయూ అనుబందం) ఆందోళన నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆసుపత్రి ఇంచార్జీ వైద్యాధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు రాచకొండ విగ్నేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బోడిగే స్వప్న మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనీస వేతనం 26వేలు అందించాలని, అదేవిధంగా ఫిక్స్ వేతన చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని అన్నారు. 18 ఏళ్ళుగా ఆశలు ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమన్నారు. ఆశాలకు టీఏ, డీఏలు సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌ఎం స్కీంకు బడ్జెట్ పెంచి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని, దాంతోపాటుగా ఆశాలకు నష్టం కలిగించే పరీక్షలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ప్రతినెల పదివేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, స్కీమ్ వర్కర్ల అందరికీ పే కమిషన్‌ని ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయకపోతే భవిష్యత్తులో అనేక ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంజుల, గంగ లక్ష్మీ, రూక్సన, రేణుక, పాశం జ్యోతి, నిర్మలా, పద్మాలక్ష్మి, సరిత, అరుణా, తదితర నాయకులు పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలోని అన్నిగ్రామాల అంగన్వాడీలు తహసీల్దార్ మాలతికి వినతి పత్రం అందించారు. ఈసందర్బంగా సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం గంగామోహన్ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీలు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీలు లావణ్య, జ్యోతి, యం విజయ, తదితరులు పాల్గొన్నారు.

వర్ని: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వర్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సాయిలుకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, ఆశా యూనియన్ నాయకులు వాణి, భూలక్ష్మి, ఉమా, మాధవి, పద్మ, లక్ష్మి, బాలమణి, సవిత, తదితరులు పాల్గొన్నారు..

కమ్మర్‌పల్లి: తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఆంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భీంగల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున మాట్లాడుతూ.. జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల, బాలమణి, సరిత, పద్మ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

(వేల్పూర్)ఆర్మూర్: కోరికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తహసిల్దార్ సరితకు వినతి పత్రం అందజేశారు.

మోర్తాడ్: వచ్చే కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు తో పాటు అదనపు నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి యూనియన్ నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు దేవగంగు మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీల అభివృద్ధికి నిధులు కేటాయించాలని అన్నారు. 48 సంవత్సరాల నుండి 26 లక్షల మంది అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పనిచేస్తున్నారని వీరికి గుర్తింపు లేకపోవడంతో ప్రభుత్వ స్కీమ్స్ కోల్పోతున్నామని అన్నారు. అంగన్వాడీ టీచర్స్ ని మూడో తరగతి, హెల్పర్స్‌ను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని అన్నారు. కార్యక్రమంలో మండల అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు చేపట్టిన కార్యక్రమంలో ఎన్ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలనీ, ప్రైవేటీకరణ చేయకూడదని అన్నారు. అశాలకు నష్టం కల్గించే ఎగ్జామ్స్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనీ, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదన్నారు. 45వ ఐఎల్సి సిఫారసులు అమలు చేయాలనీ, ఆశాలను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26వేలు, పీఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, ప్రతినెలా రూ.10వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు సునీత, పద్మ, లాస్య, హేమలత, గనగమని తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించి తమ కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మార్వో మహమ్మద్ యూసుఫ్‌కు ఏర్గట్ల మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్లు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ , శారద , శోభ , శైలజ , పాల్గొన్నారు.

ముప్కాల్: అంగన్‌వాడి టీచర్లు తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ పి.శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. అంగన్ వాడి టీచర్లకు, ఆయాలకు ప్రభుత్వం రక్షణ కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు వసంత, జ్యోతి, అమినా బేగం, వాణి, సరిత, విజయ, గంగాజమున తదితరులు పాల్గొన్నారు.



బోధన్: వినతి పత్రం అందజేత ఆశావర్కర్లు



డిచ్‌పల్లిలో..



వర్నిలో..

జీపి కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

- సిఐటియు డిమాండ్



ధర్నా నిర్వహిస్తున్న జీపి కార్మికులు, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

జీపి కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ధర్నాచౌక్‌లో మండలంలోని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది చేపట్టిన సమ్మె బుధవారానికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జంగం గంగాధర్ మాట్లాడారు. గ్రామాలను శుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికుల బకాయి వేతనాలను ప్రభుత్వం మంజూరు చేయకపోవడం విడ్డూరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.29వేల కోట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విడుదల చేసినట్టు ప్రకటన చేసింది తప్ప, నిజామాబాద్ జిల్లాకు ఏ మాత్రం కూడా వేతనాలను మంజూరు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎడపల్లి మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో గల పారిశుధ్య కార్మికులకు మూడు నెలల నుంచి 8 నెలల వరకు బకాయి వేతనాలు రావాల్సి ఉందన్నారు. కార్మికుల బకాయి వేతనాలను మంజూరు చేసేంతవరకు సమ్మె విరమించబోమని అన్నారు. ఈ నెల 16న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లాలోని పారిశుధ్య కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమ్మెలో కూర్చున్న వారిలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్, రాష్ట్ర నాయకురాలు జగ్గరి పద్మ, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బిల్‌కలెక్టర్లు, యూనియన్ మండల అధ్యక్షులు రాజు, పాండు, అఫ్రోజ్ ఖాన్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని మూడవ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వివాహిత అత్తింటి వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. మూడవ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని ఆర్యనగర్‌కు చెందిన లావణ్య(23), వెంకటేష్ అనే వ్యక్తితో ఎనిమిది నెలల క్రితం వివాహం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో కొద్ది రోజులకే భర్త అత్తమామలు అదనపు కట్నం కోసం వేధించారని పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఆషాడ మాసం ఉండడంతో సుభాష్‌నగర్‌లో ఉంటున్న తన పుట్టింటికి వెళ్లింది. అత్తింటి వేధింపులు తాళలేక మంగళవారం రాత్రి సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన లావణ్య కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న మూడవ టౌన్ పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య.. ఈ ఘటన నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని చంద్రశేఖర్ కాలానికి చెందిన మహమ్మద్ షకీల్(30) మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. వృత్తి రీత్యా లారి డ్రైవర్‌గా విధులు చేసేవాడని, వచ్చిన డబ్బుతో మద్యానికి బానిసై తరుచుగా మద్యం సేవించేవాడని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం మద్యం సేవించి ఇంటికి రాగా తల్లిదండ్రులు మందలించడంతో ఇంట్లో నుంచి వెళ్లి మాధవ్‌నగర్ దగ్గర గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలియజేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిరెడ్డి పేర్కొన్నారు.

చేపూర్ శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

నవతెలంగాణ-ఆర్మూర్

శ్మశాన వాటికకు వెళ్లే దారిని తవ్వేసి కబ్జా చేసి అక్రమంగా పంట వేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బుధవారం మండలంలోని చేపూర్ గ్రామ పెద్దలు తహసిల్దార్ గజాననుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంబిపూజ 135/2 సర్వే నెంబర్‌లోని 0 .3 7 గుంటలు, 137/3 సర్వే నంబర్ల0.31 గుంటలు, 135/4 లో ఒక ఎకరం 23 గుంటలు శ్మశాన వాటిక గత 30 సంవత్సరాలుగా ఉందని తెలిపారు. గ్రామానికి చెందిన సారంగి విజయ్ అనే వ్యక్తి శ్మశాన వాటికకు వెళ్లేదారిని తవ్వేసి కబ్జా చేసి అక్రమంగా పంట వేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. ఈ విషయమై గ్రామ పెద్దలు ఆయన్ను ప్రశ్నిస్తే, ప్రశ్నించిన వారిని బెదిరిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నాడని ఆరోపించారు. గ్రామానికి చెందిన శ్మశాన వాటిక స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాలని, క్షేత్రస్థాయిలో సర్వే చేయించి గ్రామానికి చెందిన స్థలం అక్రమణకు గురికాకుండా చూడాలని గ్రామస్తులు కోరారు.

అంగన్వాడీ టీచర్లకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు ఇంచార్జ్ సిడిపిఓ జ్యోతి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయ నూతన విద్యా విధానం ద్వారా చేసిన మార్పులు, చేర్పులతో ఈసిసిఈ సిలబస్ తయారు చేసినట్టు తెలిపారు. ఈ విద్యా విధానంలో పిల్లలు సులభంగా నేర్చుకునే విధంగా ఉందని, 3సం. వయస్సులో పిల్లల మేధోభివృద్ధి అతి వేగంగా ఉంటుందని అన్నారు. ఈ వయస్సులో అంగన్వాడీ కేంద్రాల్లో అవకాశాలు కల్పించడం ద్వారా వారిలో సమగ్రాభివృద్ధి జరుగుతుందని, 030 వరకు ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. మాస్టర్ ట్రైనర్సుగా శిక్షణ పొందిన సూపర్వైజర్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు 9బ్యాచ్‌లుగా, ఒక్క బ్యాచ్‌కి 30 అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 6వ బ్యాచ్‌కి శిక్షణ జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్ శ్రీదేవి, రేఖ, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ తనిఖీ


వంటలు పరిశీలిస్తున్న ఇందు ప్రియ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డ్ అడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. మధ్యాహ్న భోజన సరిగా లేనందున నిర్వాహకులపై, సిబ్బంది పై మున్సిపల్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు భోజనాన్ని సమయపాలన ప్రకారం, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు సక్రమంగా లేనందున ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుజాత,కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

- సీసీ రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మద్నూర్



నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలంలోని గ్రామాల అభివృద్ధికి జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. డోంగ్లీ మండలంలోని మారేపల్లి గ్రామంలో బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు ఆదేశాల మేరకు ఎస్‌డిఎఫ్ 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనకు డోంగ్లీ మండల అధ్యక్షులు బస్వరాజ్ పటేల్ ఆధ్వర్యంలో డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మారేపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలి

- సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి
- లేబర్‌కోడ్‌లు రద్దు చేసి పాత కార్మిక చట్టాలు అమలు చేయాలి
- డిమాండ్స్ డే పురస్కరించుకొని సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసనలు
- అధికారులకు వినతిపత్రాలు అందజేత

నవతెలంగాణ-విలేకరులబృందం

'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. లేబర్‌కోడ్‌లు రద్దు చేసి పాత కార్మిక చట్టాలు అమలు చేయాలని' కార్మికులు, కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. డిమాండ్స్ డే పురస్కరించుకొని సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో బుధవారం నిరసనలు చేపట్టారు. ఈ సర,ర్భంగా తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేశారు.

సదాశివనగర్ : మండలంలోని అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు బుధవారం తహశీల్దార్ గంగా సాగర్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్య తిరేక విధానాలు విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జిల్లా అధ్యక్షుడు బాల్‌నర్సు, గ్రామ పంచాయతీ మండల అధ్యక్షుడు సాయిలు అంగన్వాడీ మండల అధక్షులు సునంద, సిద్ధలక్ష్మీ, కె.సునంద, మౌనిక, వినోద, హేమలత, వసంత ఆశలు అనురాధ ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి


జుక్కల్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టిన వివిధ రంగాల కార్మికులు

మద్నూర్: ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా మద్నూర్ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజ్న కార్మికులు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేశ్‌గొండ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సురేష్ గొండ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తపరిచారు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో వంటగది నిర్మించి, వంట పాత్రలు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సరస్వతి, సిఐటియు నాయకులు అజయ్ కుమార్, కార్మికులు సావిత్రి, సుమన్ భాయ్, మండలంలోని వివిధ పాఠశాలల. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు పాల్గొన్నారు.

జుక్కల్ : అల్ ఇండియా డిమాండ్స్ డే సంధర్బంగా సిఐటీయూ ఆధ్వర్యంలో అంగన్ వాడీ టీచర్స్ , ఆశాలు, స్కీం వర్కర్లు , జీపీ వర్కర్లు, అన్ని సంఘాల సభ్యులతో కలిసి జుక్కల్ మండల కేంద్రంలోని బసవేశ్వర చౌక్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తమ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ హిమబిందుకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు సురేష్ గొండ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్‌లు అమలు చేయాలని, పనికి తగ్గ వేతనం అమలు చేసి లేబర్‌కోడ్‌లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీపీ మండల వర్కర్స్ అద్యక్షుడు జాదవ్ వీరయ్య, అంగన్ వాడీ టీచర్లు లత, లక్ష్మీ , సుమలత, బుజ్జి , ఆశాలు, స్కీం వర్కర్లు, తదితరులు పాల్గన్నారు.

భిక్కనూర్ : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చినా తమ తీరు మార్చుకోకుండా లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తుందని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో భిక్కనూర్ మండలంలోని ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి తహసీల్దార్ శివప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

రామారెడ్డి : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించవలసిన బకాయిలు చెల్లించాలని, కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, పలు డిమాండ్లను చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


సదాశివనగర్‌లో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు..


భిక్కనూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్మికులు


రామారెడ్డిలో అంగన్‌వాడీల వినతి


మద్నూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

స్కూటీని ఢీ కొట్టిన కంటైనర్

- వ్యక్తి మృతి..
- ఇటీవలే దుబాయ్ నుంచి రాక

నవతెలంగాణ-భిక్కనూర్

స్కూటీని లారీ కంటైనర్ వెనక నుండి ఢీకొనగా యువకుడు మరణించిన సంఘటన భిక్కనూర్ పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై లాల్ దాబా సమీపంలో మంగళ వారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ చెందిన షకీల్ (27), జుబేర్ ఇద్దరు స్నేహితులు సంగారెడ్డి పట్టణంలో విందుకు హాజరై తిరిగి రాత్రి ఇంటికి వెళ్తున్నారు. భిక్కనూర్ పట్టణ సమీపంలోకి రాగానే 44వ జాతీయ రహదారి పై వెనక నుండి వస్తున్న లారీ కంటైనర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి స్కూటీని వెనక నుండి ఢీకొనడంతో స్కూటీ పై ఉన్న షకీల్, జుబేర్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రి తరలించగా షకీల్ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా బుధవారం తెల్లవారుజామున మార్గమధ్యలో మరణించాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. షకీల్ ఇటీవల కాలంలో దుబాయ్ నుండి ఇంటికి వచ్చి పెళ్లి చేసుకుని ఇంటి వద్దనే ఉంటున్నాడు.

డివైడర్‌ను ఢీకొన్న ట్రాలీవాహనం

- వ్యక్తి మృతి


డివైడర్‌ను ఢీకొన్న వాహనం వద్ద సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు

నవతెలంగాణ-భిక్కనూర్

కూలంట్ ఆయిల్ రవాణా చేస్తున్న టాటా ఏస్ వాహనం.. బుధవారం భిక్కనూరు పట్టణం నుండి కామారెడ్డి వైపు వెళ్తుండగా పోలీస్ స్టేషన్ దాటిన తర్వాత ప్రమాదవశాత్తు ఒక్కసారిగా టాటా ఏసీ డివైడర్ను ఢీ కొట్టింది. వాహనంలో ఉన్న శేఖర్ (40) అక్కడికక్కడ మరణించగా మరో వ్యక్తికి గాయలవడంతో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అలాగే 44వ జాతీయ రహదారిపై మెదక్ నుండి కామారెడ్డి వెళ్తున్న మరొక టాటా ఏసీ వాహనం ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో టాటా ఏసీ లో ఉన్న వ్యక్తులకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా హాస్పిటల్ నిలిచారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాలకు చేరుకొని మరణించిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. అలాగే బోల్తా పడిన టాటా ఏసీ ని పోలీసులు జాతీయ రహదారిపై నుండి పక్కకు తీసి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

కాసుల బాలరాజుకు సన్మానం

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల బాలరాజుకు మద్నూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వట్నాల రమేష్ కొండ గంగాధర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాథోడ్ శివాజీ కొడిచెర హనుమంత్ పెద్ద తడగూరు ఈరన్న అమూల్ తదితరులు ఆయనను కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. పుష్పగుచ్చాన్ని అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన నాయకులకు కాసుల బాలరాజ్ ప్రత్యేకంగా అభినందించారు.

క్షణికావేశానికి లోనుకాకూడదు

- మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు


విద్యార్థులతో మాట్లాడుతున్న మానసిక ఆరోగ్య నిపుణులు రమణ

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్య కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జీ రమణ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వస్తున్నాయని, సమాజంలో అవహేళనకు గురవుతున్నారని క్షణికావేశాలకు లోనయ్యి ఆత్మహత్యలు చేసుకోవద్దని అన్నారు. భవిష్యత్తులో చాలా రకాల అవకాశాలు ఉంటాయని అందుకు తగు విధంగా మానసిక పరిపక్వత తయారవ్వాలని సూచించారు. అంతేకాకుండా ఈ వయసులో మత్తుపదార్థాల జోలికి అస్సలు వెళ్లకూడదని, మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువగా చేయకూడదని, అవసరమైనంత మేరకు మాత్రమే మొబైల్ వాడకం జరపాలని కానీ వాటికి బానిస కావద్దని తెలిపారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు చెప్పిన మాటలను వినాలని మానసిక అనారోగ్యానికి గురి కావద్దని తెలిపారు. అలాగే ఎవరికైనా మానసిక ఆందోళనకు గురవుతే నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 14416కి కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ మానసిక ఆరోగ్యం పై దృఢత్వాన్ని పెంచుకోవాలని తెలిపారు.

సీజనల్ వ్యాధులతో బాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమేనని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఆస్మా అఫ్రిన్ సూచించారు.

అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అజ్మల్ ఖాన్ మాట్లాడుతూ వైద్యులు చెప్పిన విషయాలు ప్రస్తుత సమాజంలో జరుగుతున్నాయని విద్యార్థులు అటువంటి వాటికి దూరంగా ఉంటూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, అధ్యాపకులు సుధాకర్, చంద్రశేఖర్, మల్లయ్య విద్యార్థులు పాల్గొన్నారు

ముదిరాజులను బీసీ 'ఏ' లోకి చేర్చాలి

నవతెలంగాణ-దోమకొండ

రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌ల రిజర్వేషన్ బీసీ డీ నుంచి ఏ లోకి వెంటనే మార్చాలని కోరుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆద్వర్యంలో బీబీపేట్ మండల కేంద్రంలో ని పెద్దమ్మ ఆలయం లో బుధవారం వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మండల కేంద్రంలో మండల రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్‌కు 20న కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇవ్వనున్నటుట తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘము సభ్యులు చంద్రం, స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-జుక్కల్


కారును వెలికి తీస్తున్న స్థానికులు

పడంపల్లి చౌరస్తా వద్ద వాహనం తృటిలో ప్రమాదం తప్పి చిన్న గాయాలతో బయటపడిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి బయలుదేరి పడంపల్లి గ్రామానికి బంధువులు వద్దకు కారులో వచ్చారు. జుక్కల్ మీదుగా పడంపల్లి వస్తున్న క్రమంలో పడంపల్లి చౌరస్తా వద్ద మూలమలుపు వద్ద కంట్రోల్ తప్పి పక్కనే ఉన్న గుంతలోకి వెళ్లింది. బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని వాహనంలో ఉన్న వారిని బయటకు తీయడంతో పెనుప్రమాదం తప్పింది.

రూ.10 లక్షల పోస్టల్ బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లికి చెందిన తీపిరిశెట్టి రజినీకాంత్ ఇటీవల రోడ్ ప్రమాదంలో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి నిజామాబాద్ పోస్టల్ అధికారి జనార్దన్ రెడ్డి రూ 10.లక్షల బీమా చెక్కును అందించారు. బాధితుడు భూంపల్లి పోస్ట్ ఆఫీస్ లో ఇన్సూరెన్స్ చేసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఐపీఓ సుస్మిత బెనర్జీ, ఉమ్మడి జిల్లా ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్, కామరెడ్డి జిల్లా బ్రాంచ్ మేనేజర్ సదాశివనగర్ ఎస్‌పిఎం జగన్ భూంపల్లి బిపిఎం రమేష్ పాల్గొన్నారు.

భిక్కనూర్ వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-భిక్కనూర్


డాక్టరేట్ ప్రదానం చేస్తున్న డా.రాజేశ్వరి

మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయ దక్షిణ ప్రాంగణంలో సోషల్ వర్క్ విభాగంలో భిక్కనూర్ పట్టణానికి చెందిన ప్రవీణ్ కుమార్‌కు డాక్టరేట్‌ను డాక్టర్ కే రాజేశ్వరి బుధవారం అందజేశారు. డాక్టర్ కే రాజేశ్వరి పర్యవేక్షణలో విద్యార్థి ప్రవీణ్ కుమార్ తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలో బాల కార్మిక నిర్మూలన మూల్యాంకనంపై సమగ్ర అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేశారు. శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పద్మావతి ఎక్స్ టర్నర్ గా వ్యవహరించి పరిశోధనలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ డీన్ చంద్రశేఖర్, విభాగం అధ్యాపకులు వీరభద్రం, డాక్టర్ అంజయ్య, యాలాద్రి, నరసయ్య, రమాదేవి, డాక్టర్స్ అసోసియేట్ ప్రతినిధులు రాహుల్, సంతోష్ గౌడ్, నరేందర్ రెడ్డి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

స్థానికుల భాగస్వామ్యంతో వనమహోత్సవం

- కార్యదర్శులకు సూచించిన ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్/పిట్లం

వనమహోత్సవంలో స్థానికులను భాగస్వాములు చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. స్థానిక గ్రామస్థాయి ప్రజాప్రతి నిధులు, మహిళ సంఘాలు, గ్రామపెద్దల యువ జన సంఘాలతో మమేకమై విజయవంతం చేయాలని చెప్పారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వారాంతపు ఉపాధి సిబ్బంది, జీపీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ సిబ్బందికి ప్రతి ఒక్కరు కష్టపడాలని, గ్రామాలలో ఇంటింటికి తిరిగి మొక్కలను పంపిణీ చేసి వాటిని నాటించి, సంరక్షణ బాధ్యత వారే తీసుకునే విధంగా అవగాహన పర్చాలని సూచించారు. అదేవిధంగా హోమ్ స్టేడ్, పిట్టింగ్, ప్లానింగ్ , రెండు రోజులలో పూర్తి చేయాలని గ్రామస్థాయి అధికారులకు ఎంపిడివో ఆదేశించారు. వజ్రఖండి, సావర్ గావ్ , ఖండేబల్లూర్ గ్రామపంచాయతి గ్రామాలలో ఎంపిడివో సందర్శించి ఏపీ, ఈజీఎస్ పనులను క్షేత్రస్థాయిలలో పరిశీలించి కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలును వారితో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నాగరాజ్, ఉపాధీ హామీ ఇంచార్జీ ఏపీవో ఈసీ స్వామీదాస్ , అన్ని గ్రామాల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా మొక్కలు నాటి రక్షించాలి

పిట్లం : హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటా మొక్కలు నాటి రక్షించాలని ఎంపీడీవో కమలాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలోని కాలనీలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా ప్రతి ఇంటిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు మొక్కల పంపిణీ కార్యక్రమం చేపడుతూ ఇంటి పేరడీతో పాటు ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటే విధముగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అనంతరం పిట్లం గ్రామ నర్సరీ మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఇంచార్జి ఎంపీడీఓ

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో ఇంచార్జి ఎంపీడీఓ అధికారులతో కలసి బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహొత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో కాలనీలో వీధివీధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి,ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్/లింగంపేట్/ఎల్లారెడ్డి

నాగిరెడ్డిపేట్ మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాగిరెడ్డిపేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, సురేందర్ గౌడ్, సంగమేష్, ధనుంజయ తదితరులున్నారు.

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు బుధవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు చేతుల మీదుగా ఎల్లారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని భవానిపేట్, అయ్యపల్లి, నల్లమడుగు జగదాంబ తండాతో పాటు ఆరుగురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, యూత్ అధ్యక్షులు రాజు సోషల్ మీడియా కన్వీనర్ నరేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహిత డాక్టర్ రాజు సాయికుమార్ సాయిలు పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సంక్షేమ హాస్టళ్లల్లో సమాచార చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలలో ఉన్నటువంటి సంక్షేమ వసతి గృహాలలో సమాచార చట్టం 2005 బోర్డులు, అధికారుల పేర్లు హోదా ఫోన్ నెంబర్లు వివరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో షెడ్యూల్ కులాల జిల్లా అధికారి రజితకు బుధవారం వినతి పత్రం అందజేసినట్లు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి లేగ్గేల రాజు తెలిపారు. పాత అధికారుల పేర్లు వివరాలు తొలగించి ప్రస్తుతం ఉన్నటువంటి అధికారు పేర్లు హోదా ఫోన్ నెంబర్ వివరాలు బోర్డల పైన ఏర్పాట్లు చేయలని, వార్డెన్ లు సమయ పాలన పాటించే విధంగా చూడాలని విద్యార్థులకు మౌలిక వసతి భోజన సౌకర్యలు సరిగా ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కుచట్టం జిల్లా సలహాదారులు డి.లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు నూతన విద్యావిధానంపై జాతీయ సదస్సు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (స్వయం ప్రతిపత్తి) నూతన జాతీయ విద్యావిధానం 20-20పై జాతీయ సదస్సును నేడు (గురువారం), 12న శుక్రవారం రెండు రోజుల పాటు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ జాతీయ సదస్సులో నూతన విద్యా విధానంపై అవగాహన కల్పిస్తారని ఈ కార్యక్రమంలో వక్తలుగా దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్, జుక్కల్ నియోజకవర్గం శాసనసభ్యులు తోట లక్ష్మికాంతారావు, ఉన్నత విద్యా కమిషనర్ దేవసేన, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, కళాశాల విద్య సంచాలకులు రాజేందర్ సింగ్, యాదగిరి, బాలభాస్కర్, ఐసిఎస్ఎస్ ఆర్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి పాల్గొనునున్నట్టు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని స్థానిక విద్యావంతులు, పరిశోధక ,కళాశాల విద్యార్థులు, పురప్రముఖులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

ముదిరాజులను బిసి(ఎ)లోకి మార్చాలి

- జిఒ నంబర్ 15ను వెంటనే అమలు చేయాలి
- జిల్లా కార్యదర్శి నర్సింలు ముదిరాజ్

నవతెలంగాణ-కామారెడ్డి

ముదిరాజులను బిసి(ఎ)లోకి మార్చాలని జిల్లా కార్యదర్శి నర్సింలు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకి ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజులను బిసి(డి) నుంచి బిసి(ఎ)కి మార్చాలని కోరుతూ.. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో బీబీపేట మండల కేంద్రంలో వాల్ పోస్టర్స్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ నెల15న మండల కేంద్రంలో మండల రెవెన్యూ ఆఫీసులోని తహశీల్దార్‌లకు, 20న కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ పిలుపునిచ్చారని జిల్లా కార్యదర్శి నర్సింలు తెలిపారు. ముదిరాజ్‌లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేందుకు ముదిరాజ్ జాతి నాయకులకు గ్రామస్థాయి నుంచి చైతన్యం చేసి ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు.

నిబంధనలు పాటించని ప్రయివేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వ నిబంధనలు, ఆదేశాలు పాటించని ప్రవేట్ పాఠశాలలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి జన సమితి రాష్ట్ర కార్యదర్శి తులసి రామ్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో నోటు పుస్తకాలు, దుస్తులు విక్రయించరాదని ఆదేశించిన పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్హత లేని వారు బోధిస్తున్నారని విమర్శించారు. అత్యధికంగా వేల రూపాయలలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజు,గోపి, మోహన్, రాము, లత, లక్ష్మీ, గంగాసాగర, రాణి తదితరులు పాల్గొన్నారు.

కాసుల బాలరాజ్‌కు సన్మానం

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని కాంగ్రెస్ నేతలు తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు బాధ్యత స్వీకారోత్సవానికి హాజరై ఆయనను సన్మానించి, అభినందనలు తెలిపారు.

పరిశుభ్రతను పాటించాలి

- పీహెచ్‌సీ వైద్యాధికారిణి సాయిదా బేగం

నవతెలంగాణ-ఎడపల్లి

వర్షాకాలం అయినందున పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సాయిదాబేగం అన్నారు. మండల పరిధిలో గల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో బుధవారం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాకంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బాలికలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మలమూత్ర విసర్జన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, భోజనం చేసేముందు చేతులను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని రెడ్డి, ఉపాధ్యాయ బందం, ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు ఆయుష్ వైద్య అధికారిని ప్రమోదిత సీజనల్ వ్యాధులపై బుధవారం అవగాహన కల్పించారు. వర్షాకాలంలో కొత్తనీరు వస్తుందని, వేడి చేసి చల్లారిన తరువాత తాగాలని ఆమె సూచించారు. దోమల వల్ల మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ రోగాలు వచ్చే అవకాశం ఉందని, దోమతెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు కరిపే రవీందర్, చింతల శ్రవణ్ కుమార్, వైద్య సిబ్బంది రామకష్ణ చిన్నయ్య అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

12న ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-పోతంగల్

పోతంగల్, కోటగిరి మండలాల ప్రజలకోసం ఈ నెల 12న సిహెచ్‌సి కోటగిరి నందు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ బుధవారం తెలిపారు. ఈ శిబిరంలో ప్రత్యేకంగా స్పెషలైజేషన్ కలిగిన డాక్టర్స్ రావటం జరుగుతుందని, స్త్రీ, వైద్య నిపుణులు, సైక్రియాటిస్ట్, జనరల్ మెడిసిన్ హెూదా గల ప్రత్యేక డాక్టర్స్ రావటం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. సమస్యలు తీవ్రంగా ఉన్నవారికి పైస్థాయి ఆస్పత్రికి పంపడం జరుగుతుందని తెలియచేశారు.

నూతన ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-బాల్కొండ

మండలానికి నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ యాసీర్ ఆరాఫత్‌ను బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ ఆధ్వర్యంలో సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాల్కొండ ఫోర్ట్ ప్రెసిడెంట్ అందే వెంకటగిరి, సెక్రెటరీ ద్యావతి పోశెట్టి, ట్రేజరర్ కటిక శ్రీనివాస్ సభ్యులు తౌటు గంగాధర్, అలవాల వెంకటేశ్వర్లు, భూస రత్నాకర్, కళ్యాణ్ రాజేందర్, రాజు, పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: ఏఎస్ఐ

నవతెలంగాణ-భీంగల్

యువత గంజాయి, మద్యపానం, ధూమపానం, మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏఎస్ఐ చిరంజీవి విద్యార్థులకు సూచించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ కళా బందం ఆధ్వర్యంలో భీంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చెడు వ్యసనాల వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలియజేశారు.మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుందని, కనుక విద్యార్థినిలు ఏదైనా ప్రమాదం పొంచి ఉన్నప్పుడు 100 కాల్ కు ఫోన్ చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు. అలాగే యువత ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ అబ్బా చిరంజీవి, ఏఎస్ఐ చిరంజీవి, లెక్చరర్లు కష్ణ దాస్, శ్రీనివాస్, కళాబందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సరీ, పాఠశాలలు తనిఖీ

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండల స్పెషల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి మండలంలోని బాబాపూర్ లింగాపూర్, పిప్రి గ్రామాలను సందర్శించారు. పల్లె ప్రకతి వనాలను నర్సరీలను, అమ్మ ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేశారు. నర్సరీ, పల్లె ప్రకతి వనాల నిర్వహణ పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. వన మహెూత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణ చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో సంతోష్ కుమార్ ఎంపీఓ గంగామోహన్ ఉపాధి హామీ ఎపిఓ జీ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలో ఈ సంవత్సరం పాఠశాల బస్సు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు, పాఠశాల యజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు, యజమాన్యాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్, ఎస్పీ, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ.. జిల్లాలో గత మూడు సంవత్సరాల కాలంలో బస్సు ప్రమాదాలు తక్కువగా జరిగాయని, ఈ సంవత్సరం పాఠశాల బస్సు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు, యజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్కూల్ వద్ద పిల్లలు రోడ్డు దాటినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 98శాతం బస్సులు ఫిట్నెస్‌కు చేరుకున్నాయని స్కూల్ బస్సు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు, యజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ సిబ్బంది జే శ్రీనివాస్, ఆర్ నాగలక్ష్మి, బిక్షపతి, విక్రమ్, రజనీ భాయ్, సామ్ రీఛార్జ్, అప్రోచ్ కానిస్టేబులు, హెూంగార్డులు, 200 మంది స్కూల్ బస్సు డ్రైవర్లు, పాఠశాల యజమాన్యాలు, పాల్గొన్నారు.

మహిళల రక్షణ కొరకే 'షీ' టీం

- జిల్లా ఎస్పీ సింధు శర్మా ఐపిఎస్

నవతెలంగాణ-కామారెడ్డి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పలువురు

మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, మహిళల రక్షణ కోరకే షీ'టీం ఏర్పాటు చేయడం జరిగిందనీ జిల్లా ఎస్పీ సిహెచ్. సింధు శర్మా ఐపిఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి సబ్ డివిసన్‌కు ఒక సబ్ డివిజనల్ పోలీసు అధికారి స్థాయి ఆద్వర్యంలో జిల్లాలో మొత్తం మూడు 'షి' టీంలను ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న మహిళలకు బద్రత కల్పిస్తూ బారోసా ఇస్తున్నామన్నారు. సమాజంలో ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న నేరాలను అడ్డు కట్ట వేయడానికి పోలీసులు ప్రభుత్వంలోని వివిధ శాఖల యొక్క సమన్వయంతో నేరాలు జరగకుండా తగు జాగ్రతలు తీసుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, బాలికల సంరక్షణ కోసం మహిళా బృందాలు షీటీమ్స్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసి, ప్రతి నిత్యం బాలలు, మహిళల రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ సబ్ డివిజన్స్ వారిగా 'షి' టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. కామారెడ్డి జిల్లాలో ఉన్న 'షీ' టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, రైల్వే స్టేషన్, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్‌లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నయాన్నారు. ఇతర జన సంచార ప్రదేశంలో మొత్తం కలిపి ఆరు నెలల కాలంలో 353 కార్యక్రమాలను వివిధ ప్రదేశాలలో నిర్వహించి స్టూడెంట్స్‌కి, ప్రజలకి 'షి'టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు మొత్తం 145 ఫిర్యాదులు రగా మామూలు ఫిర్యాదులు 90, ఈవ్‌టీజింగ్ ఫిర్యాదులు 55 వచ్చాయని, అందులో 41 కేసులు నమోదు చేయగా, 55 ఈవ్‌టీజింగ్ వ్యకులను ప్రత్యక్షంగా పట్టుకొని కౌన్సెలింగ్ చేయడం జరిగిందన్నారు. 69 పెట్టికేసెస్ వేయటం జరిగిందనీ ఆమె పేర్కొన్నారు.

మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్స్‌అప్, ఇన్‌స్టాగ్రామ్‌ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీగా భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమలలో జిల్లా సిఐలు, ఎస్సైలు, షీటీమ్ సిబ్బంది వారి వారి డివిజన్ల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆకతాయులు ప్రేమ పేరుతో అమ్మాయిల వెంటపడాలని ప్రయత్నిస్తే వెంటనే షిటీమ్ నెం 8712686094కు ఫోన్ చేయాలని చూచించారు.

విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి

- పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించాలి
- పిడిఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న పిడిఎస్‌యూ నాయకుడు

విద్యుత్ షాక్ కు గురైన విద్యార్థినికి ప్రభుత్వమే నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, విద్యార్థిని కుటుంబానికి 2లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థిని విద్యుత్ షాక్‌కు గురైందని తెలిసి సారంగాపూర్ ఉన్నత పాఠశాలను పిడిఎస్‌యూ నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. సారంగాపూర్ పాఠశాలలో విద్యార్థిని విద్యుత్ షాక్‌కు గురి కావడంలో జిల్లా విద్యా శాఖ అధికారులు, కాంట్రాక్టర్, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా లక్షల రూపాయలు వెచ్చించి నాసిరకం భవనాలు నిర్మించడం బాధాకరమన్నారు. మన ఊరు మనబడి కింద బిల్లులు మంజూరు కాకపోవడం కారణంగా భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిపివేయడం జరిగిందన్నారు. గతంలో కూడా నిజామాబాద్ జిల్లాలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులు విద్యుత్ షాక్ లతో ప్రమాదాలకు గురయ్యారన్నారు. నగరంలోని కోటగల్లి పాఠశాలలో విద్యుత్ షాక్ తో ఒక విద్యార్థి మతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. సారంగాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యం లేదన్నారు. విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. టాయిలెట్స్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు పక్కనే ఉన్న కెనాల్ కట్టమీదకి వెళ్తున్నారన్నారు. తద్వారా విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉందన్నారు. పాఠశాల ముందు కల్లు దుకాణం, వైన్స్ విద్యార్థులకు తీవ్ర అసౌకార్యాన్ని కల్పిస్తున్నాయన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు సారంగాపూర్ పాఠశాలను సందర్శించి, సమస్యలు పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు నసీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏక్ పేడ్ మా కే నామ్

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో గల 12, 13వ బూత్ లలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఏక్ పేడ్ మా కే నామ్ పే' అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు.

వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాస కొత్తూర్ ఆరోగ్య ఉపకేంద్రంలో కొనసాగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సుప్రియ బుధవారం పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న వివిధ వ్యాక్సిన్ లను ఆమె పరిశీలించారు. చిన్నారులకు వ్యాక్సిన్ ఇచ్చేముందు వాటి నాణ్యత ఎక్స్ పైరీ తేదీలను తప్పకుండా చూడాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. టీకాలు ఇచ్చిన తర్వాత పిల్లలను ఒక 30 నిమిషాలు ఆరోగ్య ఉపకేంద్రంలోనే పర్యవేక్షణలో ఉంచాలని ఆమె ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు తెలిపారు. అనంతరం రికార్డులను, ఆన్‌లైన్ రిపోర్టులను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సౌదీలో నూత్‌పల్లి వాసి మృతి

- కోటపాటిని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

డొంకేశ్వర్ మండలంలోని నూత్‌పల్లి గ్రామానికి చెందిన పుట్ట సాయన్న (43) సౌదీ అరేబియాలోని ధమ్మామ్‌కు దగ్గరలోని దక్షిణ దహరాన్ పట్టణంలో ప్రధాన కాంట్రాక్టర్‌గా పని చేస్తూ హార్ట్‌ఎటాక్‌తో ఈ నెల 4న మృతి చెందినట్టుగా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. సాయన్న మృతదేహాన్ని తొందరగా ఇండియాకు రప్పించాలని "ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడు"ను సాయన్న తమ్ముడు శ్రీనివాస్, కుటుంబ సభ్యులు బుధవారం కలిసి అభ్యర్థించారు. కోటపాటి వెంటనే స్పందించి, సౌదీ రాయబార కార్యాలయంకు సమాచారాన్ని పంపి, ఢిల్లీలోని భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు తగిన చర్యలకు సంప్రదించారు. సాయన్న కొడుకు దినేష్ (20) ప్రస్తుతం యూఏఈలోని అబుధాబిలో పనిచేస్తున్నాడు. దినేష్‌ను ఆతని కంపెనీ ఇండియాకు పంపించడం నిరాకరించింది. విషయం తెలుసుకున్న కోటపాటి అబుదాబిలో తెలుగు ప్రవాసుల కోసం సేవ చేస్తున్న రాజా శ్రీనివాస్‌రావుకు విషయం తెలిపి, దినేష్‌ను ఇండియాకు పంపించే విధంగా కంపెనీ వారితో మాట్లాడి సహాయం చేయాల్సిందిగా కోరారు. రాజా శ్రీనివాస్‌రావు వెంటనే స్పందించి, అబుదాబి భారత రాయబార కార్యాలయ అధికారుల ద్వారా దినేష్ పనిచేస్తున్న కంపెనీ వారిని ఒప్పించి దినేష్‌కు సెలవు పాస్‌పోర్ట్ ఇప్పించి ఇండియాకు పంపడానికి ఒప్పించారు. ఈ సందర్భంగా రాజ శ్రీనివాస్‌రావు, కోటపాటికి ధన్యవాదాలు తెలిపారు.

మహిళలు మొక్కల సంరక్షణ

తమ బాధ్యతగా భావించాలి

- డిఆర్‌డిఓ, మండల ప్రత్యేక అధికారి సాయగౌడ్
- ఇంటింటికి మొక్కల పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


మొక్కను నాటిన డిఆర్‌డిఓ, మండల ప్రత్యేకాధికారి సాయగౌడ్

మహిళలు మొక్కలను నాటి సంరక్షించడం తమ బాధ్యతగా భావించాలని డిఆర్‌డిఓ, మండల ప్రత్యేక అధికారి సాయగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్లూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మహిళా సంఘాల సభ్యుల ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఇంటిలో తప్పనిసరిగా కనీసం మూడు మొక్కలనైనా నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అంతకుముందు ఆయన మండల కేంద్రంలో పల్లె ప్రకృతి వనం సందర్శించి పరిశీలించారు. పల్లెప్రకృతి వనంలో సిద్ధం చేస్తున్న మొక్కల వివరాలను ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రమాను అడిగి తెలుసుకున్నారు. వనమహెూత్సవంలో నాటేందుకు అవసరమైన మొక్కలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సదానంద్, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ మైలారం గంగాధర్, ఏపీవో విద్యానంద్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మారుతీ, ఫీల్డ్ అసిస్టెంట్ అశ్వపతి, సెర్ప్ సీసీలు, గ్రామ మహిళ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ భవన స్థలం పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా న్యాయ అధికారి కుంచాల సునీత బుధవారం కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి నసిమ్ సుల్తానాతో కలిసి నూతనంగా మంజూరైన కోర్ట్ బార్ అసోసియేషన్ భవన నిర్మాణనికి కావలసిన స్థలాన్ని బుధవారం పరిశీలించారు. ఈ భవన నిర్మాణానికి 10 లక్షలు మంజూరు అయ్యాయి. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షులు శంకర్, సెక్రటరీ అరుణ్, బార్ సభ్యులు, పీపీ ఖాందేశ్ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు భూపతి రెడ్డి, జీజీ రాం, శ్రీధర్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో ఘనంగా జగన్నాథ రథయాత్ర

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇస్కాన్ (నిజామాబాద్) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాశీవిశ్వనాథాలయం వద్ద బుధవారం శ్రీజగన్నాథ రథయాత్ర మహెూత్సవాన్ని జిల్లా అధ్యక్షులు సిద్ధ బలరాందాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిమార్గంలో నడుచుకోవా లన్నారు. జగన్నాథ రథయాత్ర విశిష్టత గురించి వివరించారు. ఈ యాత్ర స్థానిక శివాలయం నుంచి బస్టాండ్, మార్కెట్, రైల్వేస్టేషన్ ఏరియా మీదుగా దేవాలయం వరకు చేరుకున్నది. దారివెంట భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆ సందర్భంగా భజన, కీర్తనలు, కోలాటలు, భక్తి కార్యక్రమాలను నిర్వహించారు. నిర్వహకులు డాక్టర్ అశోక్, జ్ఞానేశ్వర్, రాజారాం, చెంచురెడ్డి, దామోదర్, రాందాసు, కమిటి బృందం, భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

గోసంగిలపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ గోసం బస్తీకి చెందిన గోసం మల్లయ్య గొర్లు మేపుతూ వెళ్తున్న సమయంలో చెక్కిక్యాంపుకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పొలంలోకి ఒక గొర్రె వచ్చిందని గొర్ల కాపరి మల్లయ్యను కర్రతో విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి, బూతులు తిట్టడం జరిగిందని, పెగడపల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి గోసంగి నరేష్ అనే కౌలు రైతు పొలంలోకి వచ్చి దాడి చేసి బూతులు తిట్టడం జరిగిందని గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన బాధితులతో కలిసి బుధవారం బోధన్ ఏసిపి శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ఘటనపై బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో 15 రోజుల క్రితం ఫిర్యాదు చేశామన్నారు. ఆయినా కేసు నమోదు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. మేడి లక్ష్మణ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి గోసంగిలపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు.

నేటి పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయండి

నవతెలంగాణ-సిరికొండ

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టియు) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నేడు నిర్వహించే రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో కరపత్రాలను గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు 9 నెలలుగా జీతాలు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణ జీతాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా జీతాలు పెంచాలని, కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాలో మండల లితెలంగాణ ప్రగతిశీల గ్రామపచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్ టియు) నాయకులు సాయిరెడ్డి, రాజలింగం, బోరన్న, సాయిలు, రాజవ్వ, సాయవ్వ, సుజాత, రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

కోడిగుడ్లు , నిత్యావసర వస్తువులు ప్రభుత్వమే సప్లై చేయాలి

- ఎంఈఓకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కోడిగుడ్లు, నిత్యావసర సరుకులన్నీ ప్రభుత్వమే సరఫరా చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన బుధవారం కార్మికులతో కలిసి బోధన్ ఎంఈఓ నాగనాథ్‌కు వినతి పత్రం అందించి మాట్లాడారు. ఐదు నెలల నుండి బిల్లులు రాక మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలయ్యారని అన్నారు. కోడిగుడ్లు , రాగి జావ పెట్టాలనే నిబంధన సరికాదని అన్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కోడిగుడ్లు, నిత్యాసర సరుకులు, గ్యాస్ సిలిండర్లను సప్లై చేయాలని పేర్కొన్నారు . ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గా 10వేలు వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే కాలంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రూప , ఉమా, శ్యామ్ రావు, లక్ష్మి కార్మికులు పాల్గొన్నారు.

టీయూ కామర్స్ విభాగాధిపతిగా రాంబాబు గోపిశెట్టి నియామకం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సందీప్ కుమార్ సుల్తానియా(ఐఏఎస్) ఆదేశాల మేరకు కామర్స్ విభాగాధిపతిగా ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు గోపిశెట్టిని నియమించినట్టు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదిగిరి బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం ప్రొఫెసర్ రాంబాబు కామర్స్ విభాగానికి డిన్ గా వ్యవరిస్తున్నారు. రాంబాబు గతంలో టీయూలో అకాడమిక్, అడ్మినిస్ట్రేషన్ పదవులను నిర్వహించారు. ఆడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్‌గా, అసిస్టెంట్ కంట్రోలర్ కాన్ఫిడెన్స్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా, హాస్టల్ నోడల్ అధికారి అలుమిని అసోసియేషన్, స్పోర్ట్స్ డైరెక్టర్‌గా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా వ్యవరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ లకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

బెల్లయ్య నాయక్‌కు సన్మానం



నవ తెలంగాణ-జక్రాన్ పల్లి

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్ కోపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌ను సన్మానించినట్లు జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చౌహన్ మోహన్ నాయక్ తెలిపారు. హైదరాబాద్‌లోని దామోదర్ సంజీవయ్య భవన్‌లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన... లంబాడ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బెల్లయ్య నాయక్ ప్రమాణ స్వీకారానికి హాజరై శాలువాతో పూలమాలతో సన్మానించినట్టు నిజామాబాద్ జిల్లా బాడీ ప్రతినిధులు అధ్యక్షులు చౌహాన్ మోహన్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తేజావత్ గంగాధర్ నాయక్, సంఘసంస్కర్త పెరుమల్ నాయక్, భీంగల్ మండల అధ్యక్షులు సేవాలాల్ నాయక్, యువజన మండల అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

అమ్మ ఆదర్శ పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తిచేయాలని డిఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారి సాయ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని హాస కొత్తూర్, బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను చేపట్టిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా పనుల్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. అలసత్వం వహించకుండా పనులు వేగంగా పూర్తిచేసేలా చూడాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్‌కు సూచించారు. హాస కొత్తూర్ లో విద్యార్థుల తాగునీటి ఇబ్బందులు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన స్టీల్ వాటర్ ట్యాంక్, విద్యార్థులు నీటిని పట్టుకునేందుకు ఏర్పాటు చేసిన నల్లాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి సదానంద్, ఈజీఎస్ ఏపీఓ విద్యానంద్, తదితరులు ఉన్నారు.

బియ్యం అక్రమ దందా!

- వాహనంపై తరలిస్తున్న బియ్యం పట్టుకున్న పోలీసులు
- ఎన్ని క్వింటాల్లో తెలపని వైనం!
- విడిపించేందుకు మాజీ వార్డు మెంబర్ మంతనాలు
- వీరి వద్ద కొని రైస్‌మిల్లర్లు రీసైక్లింగ్ చేస్తున్నట్టు వినికిడి

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలో రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. ప్రతి రోజు మండలంలోని అన్ని గ్రామాల్లో యథేచ్ఛగా నడుస్తుంది. మండల కేంద్రంలో ఒక మాజీ వార్డు మెంబర్ యథేచ్ఛగా తన కింద కొంత మందిని పెట్టుకొని అందరు తన వద్దనే పని చెయ్యాలని, అందరు తనకే బియ్యం ఇవ్వాలని ధమ్కీ ఇస్తున్నట్లు తెలిసింది. కాదు.. కూడదు.. అంటే అంతేసంగతని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగానే బుధవారం మండలంలోని సీతాయిపేట్ గ్రామ సమీపంలో వాహనంపై తరలుతున్న అక్రమ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నట్లు తెలిసింది. పట్టుకున్న బియ్యాన్ని 2 గంటలు దాటినా స్టేషన్‌కు తరలించగా పోవడంపై పలువురు ఏమో జరుగుతుందని అనుకున్నారు. అవును ప్రజలు అనుకున్నది వాస్తవమే. సదరు మాజీ వార్డు మెంబర్ స్టేషన్‌లో కూర్చొని విషయం బయట పొక్కకుండా చూసేందుకు, వాహనం స్టేషన్ కు రాకుండా అడ్డుకున్నట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న నవతెలంగాణ ప్రతినిధి అక్రమ బియ్యం పట్టుకున్నట్లు తెలిసిందని ఎస్ఐ విక్రమ్‌కు ఫోన్‌లో వివరణ కోరగా వాస్తవమే అన్నారు. ఎక్కడ, ఎన్ని కింటాళ్ల అనే ప్రశ్నకు మావాళ్లు ఇంకా రాలేరు.. వచ్చిన తర్వాత తెలుస్తుందని అన్నారు. స్థానిక ఎస్ఐ ఇలాంటి పోరంబోకులకు ఏమాత్రం నమ్మకుండా అక్రమార్కులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు ధృడంగా నమ్ముతున్నారు. కాగా సదరు అక్రమార్కుడైన మాజీ వాడరు మెంబర్ తన అక్రమార్కులకు గ్రామాల్లో, తండాల్లో అక్రమ బియ్యం కొనుగోలు చేసి ఆయాగ్రామాల చివరన ఉన్న కోళ్ల ఫారాలు, నివాసపు గృహాలు, పశువుల కొట్టాలో దాస్తున్నట్టు సమాచారం. వాటిని చిన్న చిన్న మోపెడ్ వాహనాలపై తరలించి అనంతరం పెద్ద వాహనాల్లో తీసుకెళ్లి లక్షలు గడిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఉదయం పొట్టకూటికోసం చిన్న వాహనంపై దందా చేసుకుంటున్నారని అనుకుంటారు. కానీ అదే లక్షల్లో సంపాదన తెచ్చి పెట్టుతుంది. గ్రామాల్లో 10 రూపాయలకు కొనుగోలు చేసి వాటిని 28 రూపాయలకు అమ్ముతారు. ఆయన పోలీస్ స్టేషన్ సమీపంలో కూర్చొని పోలీసుల కదలికలను పసిగట్టి గ్రామాల్లోని తన అనుచరులను అప్రమత్తం చేస్తుంటాడని తెలిసింది. స్టేషన్‌లోని కొందరు కింది స్థాయి ఉద్యోగుల అండదండలు ఉన్నాయని, అందుకే స్టేషన్‌లో కేసుల్లో మధ్య వర్తిత్వం వహించి సగం.. సగం అనేదొరణి కొనసాగుతుందని వినిపిస్తుంది. ఈమధ్య ఒక ద్విచక్ర వాహన ప్రమాదంలో మధ్య వర్తిత్వం వహించి ఇద్దరి వద్ద నొక్కేసినట్లు తెలిసింది. ఇటీవల కేశారం గ్రామంలో పట్టుబడ్డ అక్రమ బియ్యం కేసులో సదరు మాజీ వార్డుమెంబర్ తన మేనల్లుడి కేసునుంచి తప్పించినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు ఇప్పటికైనా సదరు వ్యక్తికి సహకారం అందించకుండా, మధ్యవర్తిత్వం చేయకుండా బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి బడ్జెట్ పెంచాలి



వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ-భీంగల్

కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ఐసిడిఎస్‌కు బడ్జెట్ ను పెంచాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్ల ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకురాలు ప్రమీల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్ ను ఐసిడిఎస్ కు పెంచి అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు సదుపాయాలను కల్పించాలని కోరారు. అలాగే అంగన్వాడి టీచర్లను మూడవ తరగతి ఉద్యోగులుగా, హెల్పర్లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా క్రమబద్ధీకరించి పేస్కేల్ అందజేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో 24 రోజులు చేసిన సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో గంగా లక్ష్మి ,సువర్ణ, ప్రతిభ ,లక్ష్మి, సుమలత మరియు అంగన్వాడి కార్యకర్తలు ఉన్నారు

టీయూ కెమిస్ట్రీ విభాగంలో పురం నవీన్‌కు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం లో పరిశోధక విద్యార్థి పురం నవీన్, డాక్టర్ బి సాయిలు లోగారి పర్యవేక్షణలో " సిద్ధిసిస్ అఫ్ నావెల్ ఆమైడ్ ఫంక్షన లైజుడ్ ట్రైపోరో మిథైల్ పిరిడిన్ డెరివేటిష్య మరియు ధీర్ ఫార్మాకోలాజికల్ ఆక్టివిటీ " అనే అంశంపై పరిశోధన జరిపారు.

బుధవారం యూనివర్సిటీ లో జరిగిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్టర్నల్ ఎగ్జామినల్ గా ప్రొఫెసర్. ఎస్.బి. పట్వారి లాల్ బహదూర్ శాస్త్రి విశ్వవిద్యాలయ నాందేడ్ మహారాష్ట్ర హాజరై పరిశోధన సిద్ధాంత గ్రంథంపై.పరిశోధకుడు అన్ని ప్రశ్నలకు ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇచ్చినారు. ప్రొఫెసర్లు సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్డీ డిగ్రీకి ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, సైన్స్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ హారతి, పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ బాలక్షన్ . డాక్టర్ మహేందర్ ఐలేని, డాక్టర్ నాగరాజు, సౌత్ క్యాంపస్ బిక్నూర్ కాంట్రాక్ట్ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మానిక్ బండార్ పరిధిలోని మూడవ డివిజన్ ఆర్టీసీ కాలనీలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో వారి బృందం జిల్లా వికాస తరంగణి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. మహిళలకు 'గర్భాశయ ముఖద్వార, 'రొమ్ము పరీక్షలు' నిర్వహించి అవసరము వున్న వారికి మందులు కూడా ఉచితంగా అందజేశారు. బయోప్సి. అల్ట్రా స్కాన్. మయోగ్రాఫి తదితర పరీక్షలను చేశారు. క్యాన్సర్ రహిత సమాజం కోసం వికాస తరంగిణి ప్రయత్నం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రమాదేవి, ఆర్టీసీ కాలనీ అధ్యక్షులు ఎస్.రాజేందర్ (నడిపన్న). ప్రధాన కార్యదర్శి ఏమ్.రోహిత్, కోశాధికారి వి.సుమన్, కాలనీ దేవాలయ అధ్యక్షులు జి.హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.సుదర్శన్ గౌడ్. కోశాధికారి డివి రాములు సభ్యులు జె. అశోక్. కె.రంగాచారి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

బట్టాపూర్, తడపాకల్ గ్రామాల్లో పనులను పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల, తడపాకల్ గ్రామాల్లో డిఎల్పిఓ(మండల ప్రత్యేకాధికారి)శివ కృష్ణ బుధవారం పర్యటించి శానిటేషన్, వన మహోత్సవం,అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనమహోత్సవంలో భాగంగా అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్ , ఏపీఓ వెంకటేష్ , పంచాయతీ కార్యదర్శులు రవి , శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



ఉపాద్యాయులను సన్మానించిన సిబ్బంది, గ్రామపెద్దలు

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని ఎత్తొండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో బుధవారం గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులైన గంగరాజులు, శానం సాయిలు, సునితకుమారి, రమేష్‌ను పాఠశాల సిబ్బంది, గ్రామపెద్దలు వీడ్కోలు సభ ఏర్పాటుచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ.. వారు చేసిన సేవలను కొనియాడారు. చాలామంది విద్యార్థులను ప్రయివేట్ పాఠశాలలో చదువుతున్నవారిని కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చక్కగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సునీత టీచర్ పాఠశాలకు ఒక కంప్యూటర్‌ను ,. సన్మాన గ్రహీత శానం సాయిలు విద్యార్థులకు సంవత్సరానికి సరిపడు నోటు పుస్తకాలను బహుకరించారు. వచ్చే సంవత్సరం కూడ అందరికి సంవత్సరనికి సరిపడా నోటు పుస్తకాలను బహుకరిస్తానని తెలియచేసారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, మాజీ సర్పంచులు శ్రీ సాయిబాబా, ఆనంద్, మాజీ ఎంపీటీసీలు ఫరూక్, విటల్, డాక్టర్ విలాస్, సిఆర్పి సుధాకర్, గ్రామ పెద్దలు మండవఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గ్రామాల్లో వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని డి ఆర్ డి ఓ, మండల ప్రత్యేక అధికారి సాయి గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బందిచే మురుగు కాలువలను శుభ్రం చేయించాలన్నారు. గ్రామాల్లో వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. జ్వరాలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లేలా ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వనమహోత్సవం, ప్లాంటేషన్ పై సమీక్షించిన ఆయన వనమహోత్సవంకోసం మొక్కలను సిద్ధం చేయాలన్నారు. మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించి ఈజీఎస్ సిబ్బందితో గుంతలు తీయించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తిచేసేలా కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఈజీఎస్ ఏపీవో విద్యనంద్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఈజీఎస్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

- బెవరేస్ కార్పొరేషన్ కార్మికుల వినతి

నవతెలంగాణ-మాక్లూర్



మాట్లాడుతున్న కార్మికులు

మండల కేంద్రంలో గల తెలంగాణ రాష్ట్ర బేవరేస్ కార్పొరేషన్ కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలని తహశీల్దార్ షబ్బీర్ కు బుధవారం సీఐటీయూ అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎంఎల్ డిపో కార్మికులకు కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. తాగడానికి నీరు లేవని, మూత్రశాలలు లేవని, భోజనం చేయడానికి హాల్ లేక బయటే తింటున్నామని అన్నారు. కోతులు తమ టిఫిన్లు ఎత్తుకెలుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కొండ గంగాధర్, ఐఎంఎల్ డిపో కార్మికులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- సెర్ప్ డిపిఎం నీలిమ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కేసుపల్లి గ్రామంలో మహిళా గ్రామ సంఘం ద్వారా మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిపిఎం నీలిమా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మీసేవ అందుబాటులో లేని గ్రామాలలో మహిళా గ్రామ సంఘాల ద్వారా మీసేవ కేంద్రాలను నిర్వహించాలని ప్రభుత్వ ప్రకటించగా, కేశ్ పల్లి గ్రామంలోని మహిళా గ్రామ సంఘ భవనాన్ని బుధవారం పరిశీలించారు. గ్రామపంచాయతీ భవనాన్ని కూడా పరిశీలించారు. మీసేవ కేంద్రం ఎక్కడైతే అణువుగా ఉంటుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఏపిఎం రవీందర్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు ఉన్నారు

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



పనుల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

అధికారులు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. గుంజ్లి కంఠం, చిక్లి గ్రామాలకు సంబంధించిన ఎత్తిపోతల పథక పనులను బుధవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం వల్ల 3100 ఎకరాలకు నీరు అందుతుందని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నీటిపారుదల ఎస్ఈ యశస్విని, ఇరిగేషన్ ఈఈ రామారావు, నందిపేట్ డిఈఈ రవికుమార్, ఏఈఈ ప్రవీణ్ రెడ్డి, మాక్లూర్ ఇరిగేషన్ ఏఈఈ దివ్యభారతి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌జెడబ్ల్యూహెచ్‌ఆర్‌సి రాష్ట్ర సెక్రటరీగా బి.దత్తాద్రిగౌడ్ నియామకం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నిజామాబాద్‌కు చెందిన బి.దత్తాద్రీ గౌడ్‌ను నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ అధికారికంగా నియమించారు. బుధవారం అబిడ్స్‌లోని హోటల్ రీగల్‌లో ఏర్పాటు చేసిన సమావశంలో జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిర్షణకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వానికి, పోలీసులకు తాము సహకారంగా ఉంటామని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో కేసు ఫైల్ చేసి నిజమైన భాదితులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా చైర్మన్ నుండి రాష్ట్ర కోడైరెక్ట్ గా బ్యాగరి సుధాకర్‌ను నియమించిడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ మధుకర్. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్, శివ ప్రసాద్, కే నారాయణ నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ కొప్పు రాజేందర్, సుర్భిర్యాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కేసులు నమోదు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్సై శంఖర్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరైన వాహనాల పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది మల్లేష్ యాదవ్, ప్రశాంత్, సుమన్ పాల్గొన్నారు.

44వ వార్డులో బోరు తవ్వకం

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని 44 వార్డులో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి వార్డు కాంగ్రెస్ నాయకుల కోరిక మేరకు తమ సొంత ఖర్చులతో బుధవారం బోరు వేయించారు ప్రజల దాహార్తిని తీర్చిన ఏనుగు రవీందర్ రెడ్డికి వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి వహీద్, నాయకులు చోటే మియా ,ఏజాస్, అయూబ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు

అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని దర్మోరాలో వజ్రోత్సవ పార్క్, కొత్తపల్లిలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, డీకంపల్లిలో బృహత్ పల్లె ప్రకృతి వనం, సింగంపల్లి, కల్లెడ గ్రామాల్లో సంపద వనాలు పరిశీలించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి క్రాంతి, గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

తానాకుర్దు కెనాల్‌లో పూడిక తీత

నవతెలంగాణ-మోపాల్



కాలువలో పూడిక తీసుకున్న కార్మికులు

మండలంలోని తానాకుర్ది గ్రామ శివారులో గల కెనాల్‌లో బుధవారం పూడికను తీశారు. కెనాల్ లో చెత్త చెదరం నిండి పోయింది. పూడిక తీయటం వల్ల పంట పొలాల్లోకి నీరు ప్రవహిస్తుందని రైతులు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఏఈ శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అర్గుల్ ప్రాథమిక పాఠశాలలో పనులు పరిశీలన

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ ప్రాథమిక పాఠశాలను మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాల గదుల్లో మరమ్మతులను పరిశీలించారు. తాగునీటి ట్యాంకర్ ను ప్రాథమిక సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో సతీష్ కుమార్, ఎఇ సురేంద్ర వర్మ, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బొల్లం లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు తదితరులు ఉన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

నేను సొక్కల నవీన్, తండ్రి పేరు బ్రహ్మయ్య, ఇంటి నెంబర్ 1-17-87/7 రంగాచారి నగర్, ఆర్మూర్, జిల్లా, నిజామాబాద్. తేది. 29-06-2024 ఆర్మూర్ నుండి నిజామాబాద్ కు బైక్ పై వెళుండగా మార్గమధ్యలో నా యొక్క పాత పాస్‌పోర్ట్ నెం. **L 2780676** పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ సెల్ నెం.8106895822 కు ఫోన్ చేసి తెలపగలరు.

డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా తేది:-18/07/24 నేను అజ్మీర బంతిలాల్, తండ్రి పేరు గంగారాం, గ్రామం గన్యతాండ పుప్పాలపల్లి, మం: జక్రాన్‌పల్లి, జిల్లా: నిజామాబాద్. డాక్యుమెంట్ నెం. 6608/2001, తేది. 31-08-2001 నిజామాబాద్ శివార్‌లోని ప్లాట్ నెం. 11, సర్వే నెం. 452 మరియు 453 విస్తీర్ణం 170.44 చదరపు గజములు కలది. నిజామాబాద్ నుండి మాదాపూర్ గ్రామమునకు బస్సులో వెళ్ళుచున్నప్పుడు ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ సెల్ నెం.9440009205 కు ఫోన్ చేసి తెలపగలరు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS NIZAMABAD

BETWEE:-

M/s. Nimit Chits Private Limited., Arya Nagar, Nizamabad, Rep by its: Foreman / Manager, K Uday Kumar, S/o K Narsimha Chary

...DISPUTANT

VERSUS

KAMMARI SRINU PRASAD & OTHERS

....OPPENENTS

OPP No.1. Kammari Srinu Prasad, S/o. Sai Ram, Occ: Business, R/o: H No:1-12-49/2, Near Shivalayam Temple, Vinayak Nagar, Nizamabad.

OPP No.5. Dekolla Suman Goud, S/o. Anja Goud, Occ: Business,R/o: H.No:10-14-1342, Anand Nagar, Opp Forest Office,Nizamabad.

The Disputant has field the dispute for recovery of amount and asummon/notice sent on your address are un served. Whereas the dispute is posted for your appearance on **24th-Jul-2024** at 11:00 A.M you are called upon hereby to appear in person the Hon'ble Deputy Registrar of Chits Nizamabad on the said date failure of which the dispute will be head and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS //

Sd/-
Deputy Registrar of Chits Nizamabad

BEFORE THE HON'BLE PRESIDENT AND MEMBERS, DISTRICT CONSUMER COMMISSION, AT NIZAMABAD.
I.A. No. 153 of 2022
in
S.R. No. 108/2022

Between:-

Lingana Shridi Sai Prasad Goud S/o. Lingala Narayana, aged about 50 years, occupation private employee, R/o. H.No. 1-1-126/2, Vinayak Nagar, Nizamabad-503001. Cell No. 8885351972.

...Complainant

And

1. The Manager, Bhavithasri Chit fund private Limited., Branch Office 11-1-159/1, 2nd floor, Vidyuth Nagar, Armoor road, Nizamabad.

...Opposite Parties.

Whereas the Complainant has filed the above case against the Opposite Partic No.1 and 2 claiming interest on the balance amount of Rs. 1,53, 125/-along with interest @ 18% p.a. from January, 2018 till the date of realization and also claiming damages of Rs.2,00,000/- from the Opposite Parties.

The RESPONDENT No 1 namely The Manager, Bhavithasri Chit fund private Limited., Branch Office 11-1-159/1, 2nd floor, Vidyuth Nagar. Ammoor road, Nizamabad is hereby directed to appear before this Hon'ble Forum on **23-07-2024** at 10- 30 am. in person or

PUBLIC NOTICE TO WHOM SO EVER

This is for information of General Public that my clients Sri Kandhi Kranthi Kumar S/o. Kandhi Shyam Kumar R/o. H. No. 4-105/13, Nyalakal, Nizamabad has entered into Agreement of Sale on 26-06-2024 with the his Vendor/ present owner Sri Armoor Lingam S/o. Armoor Soma Lingam R/o. Nizamabad for purchase of below mentioned Schedule Property for a valuable sale consideration and also paid part of sale consideration to the vendor towards advance and also executed valid Agreement of Sale. And vendor Sri Armoor Lingam S/o. Armoor Soma Lingam R/o. Nizamabad acquired the All that piece and parcel of the Newly constructed an R.C.C. Roofed House with open place, Municipal Number (Not Yet Allotted) constructed on Part of Open Plot No. 2, bearing part of Survey Numbers 1581 & 1582, admeasuring 125.00 Square yards or 104.51 Square meters, Out of total area: 312.42 Square yards, Situated in Ward No. 3, Block No. 10 at Rotary Nagar, Nizamabad, Within the Municipal Corporation Limits of Nizamabad, Regn. District and Registration Sub-District Nizamabad through the **Registered Partition Deed No. 6015 of 2021, Dated: 27-03-2021 at SRO Nizamabad.** Hence intending purchaser Sri Kandhi Kranthi Kumar S/o. Khandhi Syam Kumar is going to avail a house loan (Property Purchase Loan) from **REPCO Housing Finance Ltd., Branch at Nizamabad**, by raising the loan, if anybody is having any objections on that below mentioned schedule property, they/he will submits the written objections along with legalized documents **within 10 day** from the date of this publication. If any objections will not be received from anybody within the stipulated period the **REPCO Housing Finance Ltd., Branch at Nizamabad,** will believed that he is the intended to be purchased owner of below mentioned scheduled property and will create the Housing loan by depositing of the said property infavour of the said company **(REPCO Housing Finance Ltd., Branch at Nizamabad)** to him.

SCHEDULE OF THE PROPRETY:

All that piece and parcel of the Newly constructed an R.C.C. Roofed House with open place, Municipal Number (Not Yet Allotted) constructed on Part of Open Plot No. 2, bearing part of Survey Numbers 1581 & 1582, admeasuring 125.00 Square yards or 104.51 Square meters, Out of total area: 312.42 Square yards, Situated in Ward No. 3, Block No. 10 at Rotary Nagar, Nizamabad, Within the Municipal Corporation Limits of Nizamabad, Regn. District and Registration Sub-District Nizamabad.

BOUNDED BY:

NORTH : Munnurkapu Sangam
SOUTH : 20'-0" Wide Road
EAST : Part of Same Open Plot No. 2 of Armoor Srinivas
WEST : Part of Same Open Plot No. 2 of Armoor Lingam

WITH THE PERMISSION OF REPCO Housing Finance Ltd., Branch at Nizamabad

Sd/-
PARSI NARENDER, ADVOCATE, NIZAMABAD
#No. 6-16-115, Ambedkar Colony, Nizamabad. Cell No. 7901456294.